లబ్ధిదారుల నమోదులో జాగ్రత్తలు తీసుకోవాలి

కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

రఘునాథపల్లి, మార్చి 15: లబ్ధిదారుల నమోదులో, ఈ-కేవైసీ చేయడంలో తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజాపాలన కేంద్రాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు. భూ సమస్యలపై ధరణిలో పెండింగ్ దరఖాస్తులు, గృహజ్యోతి, మహాలక్ష్మి దరఖాస్తుదారులకు ఇబ్బందులు తలెత్తకుండా న్యాయం జరిగేలా శ్రద్ధతో పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ యుగేందర్, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

చంద్రుతండాలోని గోశాలకు పశువులను అప్పగిస్తున్న ఎస్సై బండారి శ్రవణ్‌కుమార్

గోశాలకు పశువుల అప్పగింత

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 15 : పశువులను అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకుని వాటిని గోశాలను పంపిన ఘటన మండలంలోని చంద్రుతండాలో చోటుచేసుకుంది. కొడకండ్ల ఎస్సై బండారి శ్రవణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి కొడకండ్లలో వాహనాలను తనిఖీ చేస్తుండగా విజయవాడ నుంచి హైదరాబాద్‌లోని తుక్కుగూడకు రెండు డీసీఎం వాహనాల్లో రూ.30లక్షల విలువైన 156పశువులను అక్రమంగా తరలిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అడ్డుకుని వీటిని పాలకుర్తిలోని సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు డీవీఆర్ శర్మ స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చంద్రుతండాలో నిర్వహిస్తున్న శ్రీగౌరి గోశాలకు శుక్రవారం తరలించినట్లు ఎస్సై శ్రవణ్‌కుమార్ తెలిపారు. పశువుల అక్రమ రవాణాలో పాత్రధారులైన వీ సునిల్, వీ కృష్ణ, రియాజ్, సచిన్, సమాజిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో గోశాల నిర్వాహకుడు డీవీఆర్ శర్మ, పశు వైద్యాధికారి మౌనిక పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

దేవరుప్పుల, మార్చి 15: మండలంలోని కడవెండి గ్రామ బీఆర్ఎస్ నాయకుడు పోతిరెడ్డి అంజిల్‌రెడ్డి తల్లి బీజితమ్మ(86) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పార్టీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ఆమె కుమారులు అంజిల్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాల్‌రెడ్డిని ఓదార్చారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ నక్క రమేశ్, మాజీ ఉపసర్పంచ్ కాశబోయిన నగేశ్, మాజీ సర్పంచులు హనుమంతు, జరుపుల బాలు, నాయకులు ఏరువ రఫేల్‌రెడ్డి, పాముకుంట్ల శ్రీనివాస్, సులుగూరు మహేశ్, మునగాల లక్ష్మీనారాయణ, దొంటిక మహేశ్, మల్లేశ్, పంతం సోమయ్య సాయిలు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT JANGAON

O.S. No. 61 OF 2022

Between:-
Bukka Lingaiah ... Plaintiff
And
Panuganti Yellaiah & others ...Defendants

To,
D3. Panuganti Somaiah, S/o. Somaiah, Age: 55 years, Occu: Agriculture, R/o. Peddamadoor Village of Devaruppula Mandal, Jangaon Dist.

NOTICE

Please take notice that the above named plaintiff has filed the above suit against you and others for Declaration of title & recovery of possession, the Hon'ble court issued summons to your residential address, but the same has returned with the endorsement door locked, due to that the said summons were returned and un served, the above suit is posted for your appearance in the above said court on 12-04-2024 by 10.30 a.m., in person or by an advocate. If you failed to attend to the said court on the said date, the matter will be heard and determined ex-parte.

//By the order of the Hon'ble Court\\
Sd/- **D. HARIPRASAD YADAV,**
Advocate,
Jangaon Town & District.
Cell: 9849062129.

గ్రామసభ వాయిదా

చిల్పూరు,మార్చి 15 : మండలంలోని వెంకటాద్రిపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామ సభకు కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు మండల స్పెషల్, తహసీల్దార్ ఎస్ సరస్వతి తెలిపారు. గ్రామసభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావక పోవడంతో 10 రోజులకు వాయిదా వేశామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎన్నకూస కుమార్, పంచాయతీ కార్యదర్శి పిట్టల బాబు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WATER PROOFING
★మీ బిల్డింగ్‌లోని బాత్‌రూమ్స్ మరియు స్లాబ్, సైడ్ గోడ, రూఫ్, ఓపెన్ టెర్రస్ వర్ష కాలపు లీకేజీలను అత్యాధునిక కెమికల్స్, ఇంజక్షన్ గ్రౌట్ టెక్నాలజీల ద్వారా 100% గ్యారంటితో చేయబడును. సెల్: 7032375423.
NTW-00

WANTED HOSPITAL STAFF
★GNM నర్సులు, మెడికల్ షాప్ సేల్స్‌మెన్స్ మరియు Lab-టెక్నిషియన్స్ అనుభవం గల వారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM.
NTW-0362

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ, మాకు డెవలప్‌మెంట్ ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి.
సంప్ర: 9394326111, 7981174745.
NTW-323025

CHANGE OF NAME
★I, **PRASHANTH BODDU** (Old Name), R/o. H.No. 2-10-648, Teacher's Colony, Phase-1, Waddepally, Hanamkonda Dist., T.S., have changed my name as **BODDU PRASHANT KUMAR** (New name).
NTW-00

HMDA & RERA PLOTS
★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించని పాలకులు

- మహనీయుడి కృషితోనే బహుజనులకు రిజర్వేషన్లు
- అసమానతలు, వెనుకబాటుతనంపై పోరాడాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 15 : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను, స్ఫూర్తిని కొనసాగించడంలో పాలకులు విఫలమయ్యారని, ఇందులో బీజేపీ నుంచి విప్లవ పార్టీల వరకు ఇదే పరిస్థితి నెలకొందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం జఫర్‌గఢ్ మండలం రఘునాథపల్లిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కడియం మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో కల్పించిన రిజర్వేషన్ల మూలంగానే దళితులు రాజకీయంగా ముందుకెళ్తున్నారని తెలిపారు. భారతదేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చి సుమారు 75ఏళ్లు అవుతున్నా దేశంలో ఇంకా అంటరానితనం, అసమానతలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా, సామాజికంగా ఇంకా అనేక మంది వెనుకబడి ఉన్నారంటే పాలకులే కారణమన్నారు. రాజ్యాంగంలో ఉన్నది ఉన్నట్లుగా అమలు చేయాలనే సంకల్పం, చిత్తశుద్ధి లేకపోవడంతోనే ఇంకా హక్కుల కోసం పోరాటం చేయాల్సి వస్తున్నదని శ్రీహరి అన్నారు. ప్రపంచమే కీర్తించే గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం వారికి హక్కులు కల్పించిన మహనీయుడన్నారు. అంబేద్కర్ విగ్రహాలను గ్రామాల్లో ఏర్పాటు చేసి రాబోవు తరాలకు మహనీయుడి ఆశయాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు. వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, ఎంపీటీసీ శివయ్య, మాజీ సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాజేశ్‌నాయక్, మారపల్లి ప్రభాకర్, సుధాకర్ బాబు, జనార్దన్‌రెడ్డి, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు ఎడ్ల శేఖర్, చంద్రయ్య, చింతల శంకర్, సంపత్, ఎల్లయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కడియం

సాగునీరందించి పంటలను కాపాడాలి

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రమణారెడ్డి

బచ్చన్నపేట మండల కేంద్రంలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బచ్చన్నపేట, మార్చి 15 : ఎండిపోతున్న పొలాలకు దేవాదుల రిజర్వాయర్ల నుంచి గోదావరి జలాలు అందించి కాపాడాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇర్రి రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. రమణారెడ్డి మాట్లాడుతూ రిజర్వాయర్లలో నీరున్నా కాల్వల ద్వారా విడుదల చేయడంలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నీళ్లు తేవాలని ఆ పార్టీ నాయకులు వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. రైతుల సమస్యలను గమనించి సీఎం రేవంత్‌రెడ్డి గోదావరి జలాలు తరలించి పంటలను కాపాడాలని కోరారు. రైతుబంధు పథకంలో అందరికీ పంట సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో జనగామ మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, సొసైటీ చైర్మన్ పూర్ణచందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్యగౌడ్, బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు, పీఏసీఎస్ వైస్‌చైర్పర్సన్ మద్దికుంట రాధ, నాయకులు బావండ్ల కృష్ణంరాజు, వడ్డేపల్లి మల్లారెడ్డి, గుర్రపు బాలరాజు, సిద్ధిరాంరెడ్డి, కైసర్, బాలమల్లు, శ్రీనివాస్‌రెడ్డి, రామంజనేయులు, మహేందర్‌రెడ్డి, కర్ణాల వేణుగోపాల్, నీల రమేశ్, ఆజీం, రాములు, జోగిరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పీఆర్టీయూ, లయన్స్ క్లబ్ సభ్యులు

ఆరోగ్యంపై మహిళలు శ్రద్ధ చూపాలి

కడియం ఫౌండేషన్ చైర్మన్ కడియం కావ్య

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 15 : ఉదయం నుంచి రాత్రి వరకు ఇంటి పనుల్లో నిమగ్నమయ్యే మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి, కడియం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐ కన్వెన్షన్ హాల్‌లో లయన్స్‌క్లబ్ సౌజన్యంతో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కడియం కావ్య మాట్లాడుతూ ఇంటి పనులతోపాటు పిల్లల చదువు, ఆరోగ్యం చూస్తూ ఉద్యోగాలు చేసే వారు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఇంట్లో కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రమోద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, లయన్స్‌క్లబ్ సభ్యులు పెద్ది వెంకటనారాయణగౌడ్, జాన్‌బన్ని, డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, ఆమంచ మధుసూదన్, నోడల్ ఆధికారి కొమురయ్య పాల్గొన్నారు.

జీడికల్ దేవస్థాన చైర్మన్‌గా ఏలె నర్సింహమూర్తి


నర్సింహమూర్తి

లింగాలఘనపురం, మార్చి 15 : మండలంలోని జీడికల్ వీరాచల సీతారామచంద్రస్వామి దేవస్థాన చైర్మన్‌గా ఏలె నరసింహమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు దేవాదాయశాఖ నుంచి శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ధర్మకర్తలుగా కొల్లూరి శివకుమార్, మంద శ్రీధర్‌రెడ్డి, కూకుట్ల రాజు, మన్నె యాదవరెడ్డి, గునికంటి చంద్రశేఖర్, మొటికె శ్రీశైలం, మారబోయిన ఉప్పలయ్య, కొండబోయిన సంపత్, బసవగాని నరేశ్, కత్తుల శ్రీనివాస్‌రెడ్డి, కడకంచి లక్ష్మి, సవిల్ల సోమయ్యను నియమించారు. ఇదిలా ఉండగా నవాబుపేట కోదండరామస్వామి దేవస్థాన ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా మైద ప్రభాకర్, సభ్యులుగా చింతల భిక్షపతి, పయ్యావుల కనకరాజు, ఎనగందుల కృష్ణ, పోలాస రామ్మూర్తి, వనగంటి వెంకటయ్య, దేవరాయ ఉప్పలయ్య, మేకపోతుల నర్సింహులు, జోగు కేతమ్మ, పొన్నాల మల్లయ్య, బైరి శ్రీనివాస్, ఉప్పనూతుల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

ఘనంగా కాన్షీరాం జయంతి

పాలకుర్తి, మార్చి15: బీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత కాన్షీరాం జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిలుమల కృష్ణ మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాలకనుగుణంగా కార్యకర్తలు ముందుకెళ్లాలని కోరారు. రాజకీయంగా తీసుకున్న వ్యూహాత్మక నిర్ణమాలను కొందరు అర్థం చేసుకోవడంలేదన్నారు. బహుజనులకు రాజ్యాధికారం వచ్చేలా బీఎస్పీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు పడమటింటి భాస్కర్, సోమారపు ఉపేందర్, కొడకండ్ల మండల అధ్యక్షుడు ఎల్కుగొండ కుమార్, చెరిపల్లి రమేశ్, చీటూరు రమ, చిలముల అశోక్, రమేశ్ పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు శుభాకాంక్షలు

చిల్పూరు : కడియం కావ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

చిల్పూరు, మార్చి 15 : వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్యకు బీఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు హనుమకొండలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను చిల్పూరు ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కావ్యను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూక్యా రమేశ్‌నాయక్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రంగు రమేశ్, పల్లగుట్ట బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, మాజీ సర్పంచులు పేరాల సుధాకర్, ఏదునూరి రవీందర్, రూప్లా నాయక్, పిట్టల ఎల్లయ్య, దేవస్థానం మాజీ డైరెక్టర్ కుంచాల సంపత్‌రాజ్, మాజీ ఎంపీటీసీ చొక్కయ్య, లింగంపల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రచ్చ రవీందర్, నాయకులు బొట్టు చేరాలు, జీడి ఆనందం, సంజీవనాయక్, గుర్రపు యాదగిరి, నర్రెముల రాములు, రఘుపతి, జయప్రకాశ్, అశోక్‌పాల్, వెంకన్న రాజు, లింగయ్య, తిరుపతి, వెంకటస్వామి, కృష్ణ పాల్గొన్నారు.

కావ్యను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

రఘునాథపల్లి : వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్యను పార్టీ మండల నాయకులు శుక్రవారం హనుమకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు మారుజోడు రాంబాబు నేతృత్వంలో కావ్యకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కావ్యను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వడ్లకొండ శివప్రసాద్, బంధ కుమారస్వామి, గడ్డమీది కిరణ్‌గౌడ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలతో మెరుగుపడనున్న పారిశుధ్యం

బచ్చన్నపేట, మార్చి 15 : డ్రైనేజీల నిర్మాణంతో పారిశుధ్యం మెరుగుపడి వ్యాధులు దరిచేరవని మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ నల్లగోని పుష్పాబాలకిషన్‌గౌడ్ అన్నారు. ఎంపీటీసీ కోటా నుంచి రూ.2.50 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పుష్పాబాలకిషన్‌గౌడ్ మాట్లాడుతూ బచ్చన్నపేటలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు బావండ్ల కృష్ణంరాజు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, నాయకులు మోహన్‌రెడ్డి, బుచ్చిరాజు, అమృతరెడ్డి, యూసూఫ్, నర్సిరెడ్డి, నరేశ్, యాదగిరి, రామకృష్ణ, పాషా, పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజు పాల్గొన్నారు.

నిధుల వివరాలు వెల్లడించాలి

చిల్పూరు, మార్చి15 : గ్రామాల వారీగా మంజూరైన నిధులు, వ్యయానికి సంబంధించిన వివరాలు వెల్లడించాలని ఎంపీటీసీ ఎన్నకూస కుమార్ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం వెంకటాద్రిపేట లో ఆయన మాట్లాడారు. 2019నుంచి మండలంలోని గ్రామాలకు ఎన్ని నిధులు విడుదల చేశారో ఎంపీవో, ఎంపీడీవో తెలుపాలన్నారు. గతంలో దీనిపై పలుమార్లు కోరినా స్పందించలేదని, ఉన్నతాధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి : వీసీకే

పాలకుర్తి, మార్చి15: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని విముక్త చిరుతల కచ్చి(వీసీకే) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగానికి బీజేపీ వల్ల ప్రమాదం పొంచి ఉందన్నారు. ఎన్నికల్లో విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బులు పంచేందుకు కార్పొరేట్ కంపెనీల నుంచి బీజేపీ వేల కోట్లు సమీకరించినట్లు ఎన్నికల బాండ్ల వివరాలు పరిశీలిస్తే తెలుస్తుందన్నారు. రాష్ట్రంలో కరువు నివారణకు కాళేశ్వరం నుంచి గోదావరి జలాలను ఎత్తి పోయాలని జిలుకర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరిపల్లి ఆనంద్, కార్యదర్శి గంగారపు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు బొట్టు శ్రీధర్, నాయకులు గంగారపు సుభాష్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కన్నాల రవి పాల్గొన్నారు.

పాలకుర్తిలో రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కవిత అరెస్ట్‌పై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

పాలకుర్తి,మార్చి15: భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించాయి. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై రాజకీయ కక్షతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేయించిందన్నారు. దీనికి నిరసనగా ఆందోళన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, మాజీ సర్పంచ్ యాకాంతారావు పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

నర్మెట, మార్చి 15 : మండలంలోని అమ్మాపురం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం తొమ్మిదో విద్యార్థులు వీడ్కోలు ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో హెచ్ఎం జీ మంజులాదేవి మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో మంచి ఫలితాలు సాధిస్తే ఉన్నత చదువులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఉన్నత లక్ష్యాలకు పదో తరగతి ఫలితాలు తొలిమెట్టని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తయ్య, శివరాం, శారద, హరిలాల్, సునీత పాల్గొన్నారు.

టెన్త్‌లో మంచి ఫలితాలు సాధించాలి

జడ్పీ చైర్పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి

బచ్చన్నపేట, మార్చి 15 : ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వాణి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ప్రిన్సిపాల్ భాస్కరుడి సుమలత అధ్యక్షత వహించారు. భాగ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోటీతత్వంతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభచూపిన విద్యార్థులను ఆమె అభినందించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పశువైద్య శిబిరంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్పర్సన్ భాగ్యలక్ష్మి

బచ్చన్నపేట, మార్చి 15 : పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల నివారణలో రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని జడ్పీ చైర్పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి సూచించారు. శుక్రవారం మండలంలోని తమ్మడపల్లిలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నోరు లేని జీవాలకు సకాలంలో వైద్యం అందించి పశు సంపదను కాపాడాలని భాగ్యలక్ష్మి సూచించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

నర్మెట, మార్చి 15 : పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఇస్తున్నట్లు మండల పశువైద్యాధికారి నేహ తెలిపారు. మండలంలోని ఇప్పలగడ్డలో శుక్రవారం 29 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పశువుల ఆరోగ్య పరిరక్షణకు టీకాలు ఇస్తున్నామని తెలిపారు. రైతులు తమ పశువులకు టీకాలను వేయించాలని నేహా సూచించారు. ఇప్పటి వరకు 124 పశువులకు మందులు ఇచ్చామని తెలిపారు. ఆమె వెంట సిబ్బంది శివ, రైతులు ఉన్నారు.

బోరుమోటరును ప్రారంభిస్తున్న ఎంపీపీ బస్వ సావిత్రి

శ్మశాన వాటికలో బోరు మోటరు ప్రారంభం

దేవరుప్పుల, మార్చి 15 : మండలంలోని సీతారాంపురం శ్మశాన వాటికలో ఏర్పాటు చేసిన బోరు, మోటరు, హైమాస్ట్ లైట్లను శుక్రవారం ఎంపీపీ బస్వ సావిత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు కేటాయించిన నిధుల నుంచి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. ఇందులో భాగంగా ఎస్ఎఫ్‌సీ నిధులు రూ.3లక్షలు వెచ్చించి శ్మశాన వాటికలో బోరు మోటరు వేసి నీటి సౌకర్యం కల్పించామని సావిత